01ATP28F_01ATP28F.qxd 28-10-2024 PM 10:48 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 29 అక్టోబర్ 2024 పేజీలు : 04

పాలకుల నిరంకుశ విధానాల వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నేత ఎంవిఎస్ శర్మ, సదస్సుకు హాజరైన నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు

- ప్రజా సమస్యలను పక్కదారిపట్టించడవే ఎ నేటి పాలకుల విధానం
- సిపిఎం రాష్ట్ర నాయకులు ఎంవిఎస్.శర్మ

అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యల నుంచి పక్కదారి పట్టించడమే పాలకుల విధానం. కొత్త ఆర్థిక విధానాల పేరుతో దేశంలో అమలు అవుతున్న విధానాలు అదానీ, అంబానీలో ప్రయోజనాల కోసమని మాజీ శాసన మండలి సభ్యులు ఎంవిఎస్.శర్మ విమర్శించారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా లెనినిజం నేటి సవాళ్లు అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌జిఓ హోంలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అధ్యక్షత వహించారు. దేశంలో కొద్ది మందిగా ఉ న్న వారు అత్యధిక మంది ప్రజలను కొల్లగొడుతున్నారు. పెట్టుబడులు పెట్టండి అని పాలకులు దేశ దేశాలు తిరుగుతున్నా పారిశ్రామిక యాజమాన్యాలు పరిశ్రమలు పెట్టడానికి సిద్ధపడటం లేదన్నారు. కారణం ప్రజలు కొనుగోలు శక్తి తగ్గిపోవడం, అత్యధిక ప్రజల కొనుగోలు శక్తి పెరగకుండా దేశం రాష్ట్రం, అభివృద్ధి చేస్తామని చెబుతున్నారంటే వారు అమాయకులైన కావాలి, లేదా ప్రజలను మోసగించేవారైనా కావాలి. జగన్ ప్రభుత్వాన్ని నిరంకుశపాలన కారణంగా ప్రజలు ఓడించారు. కానీ అదే విధానాలను అమలు చేసే తెలుగుదేశం కూటమిని గెలిపించారు. ప్రజలను నిర్బంధించిపెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు. ప్రజల వద్ద డబ్బులేదు. కార్పోరేట్ శక్తుల వద్ద మాత్రమే డబ్బు కూరుకుపోయింది. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గ వేతనాలు పెరగని పరిస్థితి. సమాజాన్ని మార్చే పరిస ఇథతి ప్రస్తుం కనిపిస్తోంది. లేని నిజం ప్రభావం ఉత్పన్నం కావాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రజా చైతన్యం మరింత కావాల్సిన అవసరం ఉ ందన్నారు. సామాన్య ప్రజల ప్రతినిధులను గెలిపించుకున్న సందర్భం ఉంది. అంతర్జాతీయ మిత్రుల ద్వారా అంబానీ, అదాని చేతిలో కీలభములు ప్రస్తుతం ఉన్న మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్య నాయకులు ఉన్నారు.

కార్పోరేట్ శక్తులు కార్పోరేట్ మీడియా కులమతాలను రెచ్చగొట్టే ధోరణిలో నడుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి డా.గేయానంద్, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, మానవ హక్కుల వేదిక చంద్రశేఖర్, సత్యబోస్, బాషా, డాక్టర్ రవీంద్రయ్య, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, హరి, లింగమయ్య, రమణయ్య, జిలాన్, నాగేంద్ర, లెనిన్, పసలూరి ఓబులేసు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, నాగేంద్ర, నగర కార్యదర్శిలు రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, మ ఉన్నీల రామాంజినేయులు, నాగమణి, పరమేష్, ప్రకాష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫంకా నేతల నాటి నిర్లక్ష్యమే
నేటి సామాన్యుల కష్టాలు

- ప్రజల అర్జీలను జవాబుదారి విధానంతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తాం
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెల్లువెత్తిన జనం
- గోరంట్లలో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం
- పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పనిచేయాలి
- మంత్రి సవితమ్మ అధికారులకు సూచన

అర్జీలను పరిశీలిస్తున్న మంత్రి

గోరంట్ల, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ప్రజల అర్జీలను జవాబుదారి విధానంతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని గోరంట్ల మండలం ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం పుట్టపర్తి ఆర్డీఒ సువర్ణతో కలిసి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేతజౌళిశాఖామంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా వున్న ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు కొన్నింటిని పరిష్కరించారు. అర్హత వున్న ప్రతి రైతుకు పథకాలు అందాలన్నారు. ఎక్కువగా భూమి అక్రమాలు, పెన్షన్లు, రేషన్‌కార్డులు, రోడ్డు సమస్యలపై పెద్దఎత్తున వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వైసిపి నాయకుల భూదాహం వల్ల ఈ రోజు ఎంతో మంది సామాన్యులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి అక్రమాలకు కొందరు అధికారులు కూడా సహకరించారన్నారు. వీటన్నింటిని పరిష్కరిస్తామని ఇందుకు కొంత సమయం పడుతుందన్నారు. అలాగే అర్హత వున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పక్కా ఇళ్లు, ఫించన్లు అందిస్తామన్నారు. అర్జీలను శాఖల వారిగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల అర్జీలు ఎంత మేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ శేఖర్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ సుకన్య, పెనుకొండ డిఎస్‌పి వెంకటేశ్వర్లు, గోరంట్ల ఎంపిడిఒ నరేంద్రకుమార్, తహశీల్దార్ మారుతిప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, నిమ్మల శ్రీధర్, నరేష్, బాలకృష్ణ, బాచన్నపల్లి కమలాకర్, సుబ్బారెడ్డి, అగిసం నాగరాజు, బెల్లాలచెరువు చంద్ర, జనసేన సురేష్, బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, బొట్టు శ్రీనివాసులు, జయరాం, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వికలాంగుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి

మన ప్రభుత్వంలో కూడా
మనకు అన్యాయం జరగాల్సిందేనా..

- గత ప్రభుత్వంలో కక్ష సాధింపుతో రేషన్‌కార్డులు తొలగించారు
- ఇప్పుడు పింఛన్లు రావడం లేదు.. ఉచిత గ్యాస్ సిలిండర్లు రావు
- మంత్రి సవితకు మండల కన్వీనర్ల విజ్ఞప్తి
- ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మంత్రికి వినతి

మంత్రితో మాట్లాడుతున్న ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఇతర టిడిపి నాయకులు

ధర్మవరం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ప్రభుత్వం మారినా ఎన్డీఏ సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోతున్నాయని, శ్రీ సత్యసాయి జిల్లాలోని 3 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితను పెనుకొండలో కలిసి విన్నవించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కక్షసాధింపుతో ఎన్డీయే సానుభూతి పరులకు సంబంధించిన రేషన్‌కార్డులు ఇష్టానుసారంగా తొలగించారని, దాని వలన నేటికీ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాలకుచెందిన అన్ని మండలాల కన్వీనర్లు, ముఖ్య నాయకులు పరిటాల శ్రీరామ్‌తో సమావేశమై రేషన్‌కార్డుల తొలగింపు అంశంపై చర్చించారు. అనంతరం అంతాకలిసి పెనుకొండలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ సానుభూతిపరులకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. సూపర్‌సిక్స్ పథకం అమల్లో భాగంగా పింఛన్ల పెంపు, ఈ దీపాళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుపై ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో హర్షం వ్యక్తమవుతోందని కానీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు కొంత మంది ఈ పథకం విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో ఎంతో మంది టిడిపి సానుభూతి పరులు, కార్యకర్తలకు సంబంధజంచిన రేషన్‌కార్డులు తొలగించారన్నారు. అర్హత ఉన్నా వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేసేఉదకు ఇలా చేశారన్నారు. దీని కారణంగా వారు గత ఐదేళ్లలో ఎంతో నష్టపోయారని, పైగా అర్హత లేని వైసీపీకి చెందిన ఎంతో మందికి తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేశారన్నారు. వారికి అర ్హత లేకపోయినా సంక్షేమ పథకాలు తీసుకున్నారని, ఇందులో నేటికీ ఎలాంటి మార్పు లేదని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా వారికి ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లో కూడా వారికి అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. అందుకే గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన తెల్లరేషన్‌కార్డులను పునరుద్ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్హత ఉన్న వారికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని, అదే సందర్భంలో ఇన్ని రోజులు అర్హత లేకున్నా రేషన్ కార్డుల ద్వారా లబ్ది పొందిన వారి కార్డులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు చెప్పిన అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డుల తొలగింపు వలన ఎంతో మందికి అన్యాయం జరిగిందన్నారు. అందుకే తామంతా కలిసి ఈ విషయాన్ని ప్రభుత్వంలో అందరి దృష్టికి తీసుకెళ్తున్నట్లు వివరించారు.

కచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా.. మంత్రి సవిత

పరిటాల శ్రీరామ్, మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు తీసుకొచ్చిన ఈ అంశాన్ని కచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సవిత అన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రితో చర్చించి, రేషన్‌కార్డులు, పింఛన్లు పునరుద్ధరించేలా నా వంతుగా ప్రయత్నిస్తానన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో లాగా మనం కక్ష సాధింపులకు పోకుండా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేప్రయత్నం చేద్దామని మంత్రి సవిత అన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5 లక్షలు అందజేత

- అపుస్మాను అభినందించిన ముఖ్యమంత్రి

అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అపుష్మా అనంతపురం జిల్లా కమిటీ తరపున సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10 లక్షల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందజేశారు. అదే విధంగా అపుస్మా రాష్ట్ర కమిటీ తరపున కూడా రూ.75 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయడం జరిగిందని అపుస్మా అనంతపురం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి, ముఖ్య నాయకులు నాయుడు, నాగపేరయ్య తెలిపారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే అపుస్మా మొదటి లక్ష్యం అని నాయకులు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు అపుస్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.



ముఖ్యమంత్రికి చెక్కును అందజేస్తున్న అపుస్మా జిల్లా నేతలు

తుఫాను నష్టం నివేదికలను త్వరితగతిన సమర్పించండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:

ఇటీవల తుఫాను ప్రభావంతో భారీ వర్షాల కారణంగా పంటలునష్టం నివేదికలను వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించి నివేదికలనుప్రభుత్వానికి త్వరితగతిన అందించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో పాల్గొని జిల్లానలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 201 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఓ సమత, ల్యాండ్ అండ్ సర్వే విజయశాంతిబాయి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, నవంబర్ 1న క్షేత్రస్థాయిలో పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయప్రసాద్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, ల్యాండ్‌సర్వే ఎడి విజయశాంతిబాయ్, ఎల్‌డిఎం రమణకుమార్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ ,మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, పరిశ్రమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, పరిశ్రమల శాఖ జి.ఎం.రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జునయ్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ మంజువాణి, ఐసిడిఎస్, పశుసంవర్థక శాఖ జెడి శుభదాస్, డిసిహెచ్‌ఓ తిపేంద్ర నాయక్, డిఇఓ మీనాక్షి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వర్థనాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, మైనింగ్ అధికారి బాషా, వ్యవసాయాధికారి సుబ్బారావు, ఎస్ఇపిఆర్ మురళీ మోహన్, ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ సంజీవయ్య, ఆర్‌టిసి జిఎంరవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ ప్రహ్లాద, ఎపిమార్క్‌ఫెడ్ అధికారి గీత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి

- ప్రజాసమస్యల పరిష్కారవేదికకు అనూహ్య స్పందన - వందలాదిగా తరలివచ్చిన అర్జీదారులు - భూ, రెవెన్యూ, రీ సర్వే సమస్యలపై అత్యధిక ఫిర్యాదులు - సమస్యల పరిష్కారానికి గట్టి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం - క్షేత్రస్థాయిలో అర్జీలకు పరిష్కారం చూపకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

హాజరైన వివిధ శాఖల అధికారులు

గుంతకల్లు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని టిటిడి కళ్యా ణమండపంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరి ష్కారవేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన కానవచ్చింది. రెవె న్యూ డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో పాటు జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సమస్యల పరిష్కా రవే దికకు అర్జీదారులు వందలాదిగా తరలివచ్చారు. భూ, రెవె న్యూ, రీ సర్వే సమస్యలకు సంబంధించి అధిక అర్జీలు వచ్చినట్లు అధికా రులు తెలిపారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ సమస్యను పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి 410 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం గట్టి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అర్జీలకు సరైన పరిష్కారం చూ పకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చ రించారు. ఈ పరిష్కార వేదిక వల్ల డివిజన్ స్థాయిలో జిల్లా అధికారు లు అందరూ అందుబాటులో వుంటారన్నారు. భవిష్యత్తులో మండల కేంద్రాల్లో కూడా ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తా మన్నారు. క్షేత్రస్థాయి సమస్యల పరి ష్కారానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వినతిపత్రాలను అందచేశారు. 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్‌పై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకు ముందు కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని కలెక్టర్ దర్శించుకుని పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ శ్రీనివాస్, జెడ్‌పి సిఇఒ వెంకట సుబ్బయ్య, వ్యవసా యశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిఆర్‌డిఎ పిడి ఈశ్వ రయ్య, సిపిఒ అశోక్ కుమార్, డిఎం హెచ్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, తహశీల్దార్లు రమాదేవి, వాణిశ్రీ, శ్రీధర్‌మూర్తి, మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన డిఆర్‌ఒగా బాధ్యతలు స్వీకరించిన ఏ.మలోల

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

డిఆర్‌ఒగా బాధ్యతలు చేపట్టిన ఏ.మలోల

అనంతపురం నగరం జిల్లా కలెక్టరేట్‌లోని డిఆర్‌ఒ చాంబర్‌లో సోమవారం నూతన డిఆర్‌ఒగా ఏ.మలోల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బంది, మిత్రులు, అధికారులు ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం డిఆర్‌ఒ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కారం చేయడానికి అధికారులను కలుపుకుని పనిచేస్తానని ఆయన తెలియచేశారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన డిఆర్‌ఓ మలోల

అనంతపురం అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

అనంతపురంనగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో సోమవారం ఉదయం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని నూతన డిఆర్‌ఓగా నియమితులైన ఏ.మలోల మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

02ATP27_02ATP27.qxd 28-10-2024 PM 10:41 Page 1

ఘనంగా వాల్మీకి జయంతోత్సవం

మాట్లాడుతున్న తలారి రంగయ్య

కంబదూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో సోమవారం వాల్మీకి కుల సోదరులు జరుపుకున్న మహర్షి వాల్మీకి జయంతోత్సవ కార్యక్రమానికి అనంతపురం మాజీ ఎంపి, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్త డాక్టర్ తలారిరంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతరమైన మాట్లాడుతూ.. రామాయణాన్ని అందించిన గొప్ప మహర్షి వాల్మీకి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు, పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

కంబదూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

టిడిపి అధినేత ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమానికి పిలుపునివ్వడంతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో కంబదూరు మండలంలో కన్వీనర్ శివన్న, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. సోమవారం మండల పరిధజలోని అండేపల్లి, మంద, కుర్లపల్లి మేళ్లకుంట రాళ్లపల్లి, రాళ్లనంతపురం గ్రామాలలో టిడిపి నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి కార్యకర్త కూడా రూ.100 వంతున చెల్లించి టిడిపి సభ్యత్వాన్ని పొందినట్లు వారు తెలియజేశారు. అనంతరం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ.. ప్రతికార్యకర్తకూడా టిడిపిలో సభ్యత్వాన్ని పొందేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు శ్రీరాములు ఆవులతిప్పేస్వామి, తలారిఎర్రిస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, రాజా రజనీకాంత్, గంగిరెడ్డి, రామాంజినేయులు, భాస్కర్, రామకృష్ణ, బాబు, హరి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఐలో చేరిన సిపిఎం నాయకులు

సిపిఐలో చేరిన వారు

చిలమత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల సిఐటియు అధ్యక్షులు లక్ష్మినారాయణ, సిపిఎం పార్టీ పరిగి మండల నాయకుడు లింగారెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ రామకృష్ణ, తదితరులు సోమవారం సిపిఐ పార్టీలో చేరారు. వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి హిందూపురం వినోద్‌కుమార్, సిపిఐ కార్యవర్గ సభ్యులు కెవి చలపతి, చౌలూరు రవికుమార్, సమీవుల్లా, కమల్‌బాష, చిలమత్తూరు సిపిఐ మండల పార్టీ నాయకుడు గోవిందరెడ్డి, నూర్‌మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు భూములు ఇచ్చారు.. నష్టపరిహారంలో వ్యత్యాసాలు ఉన్నాయి

-ఎముకలగుట్టపల్లి వద్ద డంపింగ్‌యార్డు మార్చాలి

-ప్రజాదర్బార్‌లో మంత్రి సవితమ్మకు కార్మిక సంఘాల నేతల వినతి

గోరంట్ల, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మంత్రికి ఫిర్యాదు చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామం, సోమందేవల్లి మండలం చిన్నబాబాయ్యపల్లి, కావేటినాగేపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులు దాదాపు 230 మంది వున్నారు. వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ఇవ్వాలని, పాలసముద్రం గ్రామంలో నష్టపరిహారం చెల్లింపుల్లో వ్యత్యాసాలు వున్నాయని విచారించి అందరికి సమానంగా నష్టపరిహారం చెల్లించాలని ఎముకలగుట్టపల్లి వద్ద డంపింగ్‌యార్డు తొలగించి కాలనీవాసుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి సవితమ్మకు అందచేశారు. భూ నిర్వాసితులు, దళితులు, మైనార్టీలు, వెనుకబడ్డ కులాల భూమిలేని నిరుపేదలు వున్నారని భూములు కోల్పోయి ఉపాధి కోసం ఎన్ని విజ్ఞప్తులు చేసినా నాసన్, బెల్ కంపెనీల నిర్వాసితులు, వారి కుటుంబాలకు కనీసం స్వీపర్, వాచ్‌మెన్, గార్డెన్, సెక్యూరిటీ గార్డు వంటి ఉపాధి కూడా కల్పించలేదని ఎముకలగుట్టపల్లి వద్ద డంపింగ్‌యార్డు వుండడంతో జగనన్న లేఅవుట్‌లో వున్న కాలనీవాసులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరిష్కారం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినా తాత్కాలికంగా చెత్తా చెదారం వ్యర్థ పదార్థాలు తొలగించినప్పటికి గ్రామ పంచాయతీ సిబ్బంది యదా స్థానంలోనే డంపింగ్ చేయడం విడ్డూరంగా వుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశులు, జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ, తిప్పన్న, భూ నిర్వాసితులు అచ్చమ్మ, రమీజామ్మ, వెంకట్రామిరెడ్డి, నారాయణ, ఎముకలగుట్టపల్లి కాలనీవాసులు షబ్బీర్, బాబాజాన్, తదితరులు పాల్గొన్నారు.

గుత్తికోటను పరిశీలించిన కేంద్ర కమిటీ సభ్యులు

గుత్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

గుత్తికోటను పరిశీలిస్తున్న దృశ్యం

చారిత్రక నేపథ్యం కలిగిన గుత్తికోటను సోమవారం కేంద్ర పార్లమెంట్ పరిశోధన కమిటీ సభ్యులు యతిన్‌దీప్, దివిటినిలు పరిశీలించారు. ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఆదేశాల మేరకు వారు కోటను సందర్శించారు. ఈ మేరకు గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్‌చౌదరి, గైడ్ రమేష్‌లు కోట ప్రాముఖ్యతను వారికి వివరించారు. కమిటి సభ్యులు కోటలోని పలు చారిత్రక ప్రాంతాలను పరిశీలించారు. కోటఅభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌నాయుడు, బాబాసాహెబ్, శేఖర్, ఆంజనేయులు, పర్వీన్‌బేగం, శ్రీరాములు, నరసింహ, పాల్గొన్నారు.

రాష్ట్ర జట్టుకు ఎంపికైన చిన్మయ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

హిందూపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

పట్టణంలోని ఎంజిఎం క్రీడామైదానంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో స్థానిక చిన్మయ విద్యాలయంకు చెందిన ఇద్దరు విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల యాజమాన్యం ప్రతిభ చూపిన 9వతరగతి చదువుతున్న మనీష్‌షీక్షిత్, 8వతరగతి విద్యార్థి శేఖర్‌ను ఘనంగా సత్కరించారు. పాఠశాలకు చెందిన ఈ ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడంపై పాఠశాల నిర్వాహకులు డిఎల్ భీమ్‌రాజ్, ప్రిన్సిపాల్, అభినందించారు.

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

శెట్టూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

సభ్యత్వం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు చిన్నంపల్లి, బచ్చేహళ్లి, లింగదీర్లపల్లి గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కాలనీలో ముమ్మరంగా సాగుతున్న తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, జిల్లా అధికార త్రపినిధి పి.రామరాజు, మాజీ జడ్పిటిసి గురు ప్రసాద్, మాజీ ఎంపిటిసి వెంకటేషుల, మల్లికార్జున, మాజీ సర్పంచు చంద్ర, వెంకటేషులు, రామాంజి, పాతన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీరాములు, ఈశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సభ్యత్వం గురించి అవగాహన కార్యక్రమం

శెట్టూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఎమ్మెల్యేతో మండల కన్వీనర్ తిప్పేస్వామి

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచన మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తేదేపా మండల కన్వీనర్ టిఆర్.తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ధర్మతేజ హాజరు అవుతారని కావున శెట్టూరు మండలంలోని సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ కవిటీ అధ్యక్షులు, బిఎల్ఎలు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, తప్పక హాజరు కావాలని విన్నవించారు.

వివాహం చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

-న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ముందు బాదితురాలి ధర్నా

బాదితురాలితో కలసి ప్రజాసంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

పట్టణానికి చెందిప ప్రియాంక అనే మహిళను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి అశలతో మభ్య పెట్టి తనను గర్భవతిని చేసారని, పెళ్లి మాట ఎత్తితే తప్పించుకుంటున్నాడని, తనను మోసం చేసిన సాయితేజ్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, తనకు న్యాయం చేయాలని బాదిత మహిళ ప్రియాంక ప్రజాసంఘాల నాయకులు గురుమూర్తి ఇతర నాయకులతో కలసి సోమవారం కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాదిత మహిళ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పోలీసులు మోసం చేసిన వ్యక్తితో లక్షల రూపాయలు తీసుకుని, గర్భవతి అయిన మహిళకు న్యాయం చేయడంలో పోలీసులు మోసం చేసాడని కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. స్టేషన్ ముందే పోలీసులు అవినీతికి పాల్పడ్డారని పెద్దఎత్తున నినాదాలు చేసారు. న్యాయం జరిగేదాకా అంధోళన విరమించేది లేదన్నారు.

డి.ఎం.హెచ్.ఓ ఆధ్వర్యంలో కమ్యూనిటీ అడ్వైజరీ బోర్డు కమిటీ సమావేశం.

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఓ డా,మంజీవాణి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో పిఎంపిఎస్ఈ పైన కమ్యూనిటీ అడ్వైజరీ బోర్డు సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా,మంజీ వాణి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాని హెచ్ఐవి రహిత జిల్లాగా ఏర్పాటు చేయాలని ఏ ఒక్కరూ హెచ్ఐవితో జివించకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా నియంత్రణ కార్యక్రమాలు అన్ని సంస్థలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ప్రోగ్రాం అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏపి సాక్స్ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న నివారణ కార్యక్రమాలు అన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వెళుతూ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ కమిటీ మీటింగ్ లో సూచించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ గాయిత్రి మాట్లాడుతూ ఎంపి ఎస్సీ ప్రోగ్రాం ని జయప్రదం చేయాల్సిందిగా కోరడమైనది ఈ కార్యక్రమానికి మేనేజర్స్,కమ్యూనిటీ మెంబర్స్.పియు పిఎమ్స్ ఆంజనేయులు,ఎం అండ్ ఈ అశోక్ తిప్పెస్వామి నవీన్,శ్రీనివాసులు,డిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న పంచాయితీ కార్యదర్శి ఘన సన్మానం

బెలుగుప్ప, అక్టోబర్ 28 ప్రభాతవార్త

కార్యదర్శికి పూలహారాలతో సన్మానం చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులు

మండలకేంద్రంలో పంచాయితీ కార్యదర్శిగా ఐదు సంవత్సరాలు విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శి వెంకటేషులుకు స్వచ్ఛ భారత్ కార్మికులు పూలహారాలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ.. బదిలీ అనేది ప్రతి ఉద్యోగికి ఉంటుందని వారికి తెలియజేస్తూ, గ్రామానికి సంబంధించిన పనులను సక్రమంగా నిర్వహించాలని వారికి సూచించారు. ఇక్కడకు వచ్చిన పంచాయితీ కార్యదర్శి శివరంజిని కూడా పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షలు

బెలుగుప్ప, అక్టోబర్ 28 ప్రభాతవార్త

గెలుపొందిన మెడల్స్‌ను, సర్టిఫికెట్‌ను చూపుతున్న దృశ్యం

మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠవాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఉపాధ్యాయ బృందం స్మార్ట్ ఇండియా నిర్మించడానికి యువత పాత్ర ఎలాంటిది అనే దానిపై టాటా సంస్థ వారు 60 మంది విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు రూప, ఈశ్వర్, ఉషా, ఐశ్వర్యరాయ్, తేజ, టాటా సంస్థ వారు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రిల్ టీచర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న వాల్మీకులు

బెలుగుప్ప, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వాల్మీకులు ఘనంగా జయంతి ఉత్సవా లను నిర్వహించారు. ఈ వేడుకల్లో వాల్మీ కులు కలిసికట్టుగా వాల్మీకి చిత్రపటానికి భక్తి శ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వాల్మీకులంతా కలిసి వాల్మీకిమహర్షి చిత్రపటాన్ని పుర వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వాల్మీకులంతా దప్పులమధ్య వాల్మీకిమహర్షి రామాయణాన్ని రచించారని, జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి మల్లికార్జున తెలిపారు. వచ్చిన భక్తాదులందరికీ ఎరిస్వామి దేవాలయం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవుల జాతర

కంబదూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఆవుల జాతర నిర్వహిస్తున్న దృశ్యం

మండలం పరిధిలోని మరిమాకులపల్లి గ్రామంలో సోమవారం ఆవుల జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఈరన్నస్వామి ఎల్లమ్మదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించిన గ్రామీణ పోలీసులు

ధర్మవరం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

గ్రామంలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చట్ట పరిధిలో గ్రామ ప్రజలు జీవించాలి.. అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఆయన సిబ్బంది తోపాటు మండల పరిధిలోని పోతుల నాగే పల్లిలో సోమవా రం గ్రామను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. గొడవలకు దూరంగాఉండాలని నమద్యానికి బానిస అయితే కుటుంబం నాశనం అవుతుందని తెలిపారు. సైబర్ క్రైమ్‌పైన కూడా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. చిన్నపాటి గొడవలకు కోర్టులకు వెళ్లవద్దని, సహనంతో సమస్యను పరిష్కరిస్తే తప్పక విజయంసాధిస్తారని తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలు జరగరాదని, నాటుసారా చేయరాదని, అక్రమంగా మద్యం విక్రయించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నీళ్లు అనుకొని పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

గుడిబండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని బిటి పల్లి గ్రామానికి చెందిన రంగధామప్ప (68) అనే రైతు వారి పొలములో ఉన్న మల్బరి షెడ్‌ను శుభ్రం చేయడానికి వెళ్లి అతనికి దాహం వేసి మల్బరి షెడ్ శుభ్రం చేయడానికి ఉంచిన నీళ్ల బాటిల్ లాంటి పురుగుల మందును అనుకోకుండా త్రాగినాడు. అలా త్రాగడం వలన అతనికి కడుపులో మంట, కళ్లు తిరుగుతున్నాయి అని చెప్పగా, అతని బంధువులు చికిత్స కొరకు గుడిబండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా మెరుగైన వైద్యం కోసం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లమని సూచించగా మార్గ మధ్యంలోనే చనిపోయినట్లు ఎస్ఐ మునిప్రతాప్ తెలిపారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- ఏఈ జానకి రామయ్య వెల్లడి

ధర్మవరం రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని రావులచెరువు విద్యుత్ ఉపకేంద్ర పరిధిలోని గ్రామాలలో సోమవారం విద్యుత్ సరఫరాను నిలపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ జానకి రామయ్య ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ఉప కేంద్రంలో యంత్రాల నిర్వహణ పనులు తనిఖీ చేయడం సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని రావులచెరువు ఉపకేంద్రంలో గల గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున గ్రామ ప్రజలు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

వెబ్‌ల్యాండ్ సమస్యలను పరిష్కరించండి

-కలెక్టర్‌కు విన్నవించిన సీపీఎం వజ్రకరూరు మండల కార్యదర్శి

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న దృశ్యం

వజ్రకరూరు మండలంలో నెలకొన్న వెబ్‌ల్యాండ్ సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు సీపీఎం పార్టీ వజ్రకరూరు మండల కార్యదర్శి విరుపాక్షి విన్నవించారు. సోమవారం గుంతకల్లులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విరుపాక్షి మాట్లాడుతూ అనేక మంది భూమల వివరాలు వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాకపోవడంతో భూమి యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 2023 రబీ పంట కాలంలో పంటలకు జరిగిన నష్టానికి బీమా పరిహారాన్ని రైతులకు అందించాలన్నారు. బోర్లు, బావుల కింద పంటలు సాగు చేసుకొంటున్న రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. హంద్రీనీవా కాలువ మట్టి గుట్టలపై ఉపాధిహామీ కింద సీతాఫలం పంటను సాగు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు సుధాకర్, గౌరయ్య, విశ్వనాథ్, మల్లయ్య పాల్గొన్నారు.

నేడు ఉరవకొండకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

-హంద్రీనీవా కాలువ సందర్శించి పంటల స్థితిగతులపై రైతులతో చర్చ

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మంగళవారం ఉరవకొండకు రానున్నారని ఆ పార్టీ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరుతో మాట్లాడుతూ మధ్యాన్నం 1.30 గంటలకు ఉరవకొండకు చేరుకొని అక్కడి నుండి సమీపంలోని హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలించి పంటల స్థితిగతులపై రైతులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి ఇతర నాయకులు వస్తున్నారని వివరించారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించండి

-ప్రభుత్వాసుపత్రి తనిఖీలో ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్ చౌదరితో మాట్లాడుతున్న ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్

ఆసుపత్రికి వచ్చే రోగులకు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్ సూచించారు. పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను సోమవారం మధ్యాన్నం ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులకు వెళ్లి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను పరిశీలించి సిబ్బంది పనితీరుపై వివరాలు సేకరించారు. అనంతరం ఐపీ, ఓపీ రిజిస్టర్లను పరిశీలించి ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వెంకటస్వామి చౌదరితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఉదయం పూటే కాకుండా మధ్యాన్నం కూడా ఓపీ సేవలు కొనసాగించాలని, డ్యూటీ డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల సిబ్బంది గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని అమర్యాదగా మాట్లాడటం, విసుక్కోవడం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కారదర్శి ఏ.గౌస్‌సాహెబ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఉరవకొండలో చోరీల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టండి

-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీకు బీసీవై పార్టీ వినతి

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో చోరీల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్‌కు భారత చైతన్య యువజన పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్ విన్నవించారు. గుంతకల్లులో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ మేరకు జిల్లా ఎస్పీకు విన్నవించారు. బెస్త పవన్‌కుమార్ మాట్లాడుతూ ఉరవకొండలో ఇటీవలి కాలంలో ద్విచక్రవాహనాల చోరీలు అధికమయ్యాయన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలవద్ద పోకిరీలు, అల్లరి మూకల ఆగడాలు పెరిగిపోతున్నాయని విద్యార్థినులు, మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పోకిరీల నియంత్రణకు స్థానిక పోలీసులు చేపట్టిన చర్యలు ఫలించడంలేదని మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

నాడు-నేడు పనుల్లో అక్రమాలపై విచారణ జరుపండి

-రెవెన్యూ అధికారులకు విన్నవించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

డిప్యూటీ తహశీల్దార్ నరేష్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వజ్రకరూరు మండల కేంద్రంలోని పాఠశాలల్లో నాడు-నేడు పనుల్లో జరిగిన అక్రమాలను విచారణ జరిపి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం వజ్రకరూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నరేష్‌కుమార్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దార్థ్ ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల్లో తూతూమంత్రంగా ఆధునికీకరణ పనులు చేసి వేలు, లక్షలాది రూపాయలు బిల్లులు చేయించుకొని దిగమింగారన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు పథకం లక్ష్యం ఎంతో గొప్పదని అయితే క్షేత్రస్థాయిలో కమీషన్లకోసం కక్కుర్తిపడి కొందరు అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వివిధ పాఠశాలల్లో పెండింగ్‌లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నందు, హిరణ

03ATP28_03ATP28.qxd 28-10-2024 PM 10:56 Page 1

హౌసింగ్ కార్పొరేషన్‌లో కీలక పోస్టులు ఖాళీ...!

నూతన పీడీగా వెంకట నారాయణ నియామకం - అయినా ఇంకా జాయిన్ కానీ వైనం - ఒక పీడీ, ఆరు డీఈ, ఒక ఏఈ పోస్టులు ఖాళీ - ఇతర అధికారులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగింత - ఇన్‌ఛార్జ్ అధికారులకు పెరిగిన తీవ్ర పని ఒత్తిడి - తెలిసినా పట్టించుకోని ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఆ కార్పొరేషన్‌లో గత కొంత కాలంగా పలు కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక పీడీ, ఆరు డీఈ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఇతర అధికారులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడంతో వారిపై తీవ్ర పనిఒత్తిడి పెరిగింది. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా కూడా పట్టించుకోకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) పోస్టు గత కొన్ని నెలలుగా ఖాళీగా వుంది. దీంతో ఈఈగా పనిచేస్తున్న ఎం.శైలా జకు పీడీ (ఎఫ్ఏసీ)గా బాధ్యతలను జిల్లా కలెక్టర్ అప్పగించారు. అంతే కాకుండా అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాలకు మాత్రమే రెగ్యులర్ డీఈలు ఉన్నారు. ఇక మిగిలిన తాడిపత్రి, గుంతకల్లు, ఉరవకొండ, కళ్యాణ దుర్గం, రాయదుర్గం, శింగనమల నియోజకవర్గాలకు గత కొంత కాలం గా రెగ్యులర్ డీఈలు లేరు. ఇలా ఒక పీడీ, ఆరు డీఈ, ఒక ఏఈ పోస్టు ఖాళీగా ఉండటంతో ఇతర అధికారులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించంతో ఆ అధికారులకు తీవ్ర పని ఒత్తిడి పెరగంతో కొందరు దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. జిల్లాలో ఏఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయో అన్న వివరా లను ఉన్నతాధికారులు తెప్పించుకున్నారు. కానీ ఆ ఖాళీ పోస్టులను ఇంత వరకు భర్తీ చేయకపోవడం గమనార్హం. అంతే కాకుండా ఇటీవల జరిగిన ఉద్యోగుల బదిలీల్లో అనంతపురం జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ పీడీగా శ్రీ సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న పీడీ వెంకట నారాయణను నియామి స్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఆయన స్థానంలో మరొకరిని నియా మిస్తేనే ఆయన్ను రిలీవ్ చేస్తా మని, లేకుంటే రిలీవ్ చేయమని ఆ జిల్లా కలెక్టర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండికి చెప్పినట్లు సమాచారం. అందు వలనే తాను ఇంత వరకు అనం తపురం జిల్లాలో జాయిన్ కాలేదని ఆయ నే స్వయం గా వార్తకు తెలిపారు. కనీసం ఇప్ప టికైనా హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికా రు లు స్పందించి బదిలీ అయిన రెగ్యులర్ పీడీ వెంటనే జాయిన్ అయ్యేలా, ఇతర ఖాళీగా ఉ న్న డీఈ, ఏఈ పోస్టులను భర్తీ చేసేలా చ ర్యలు తీసుకొని తమకు పని ఒత్తిడి తగ్గించాలని పలువురు అధికారులు కోరుతున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కా దు ... రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ఇదే సమస్య వుంది. అయితే దీనిపై ఉన్నతాధి కారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

అనంతపురం జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయం

ఖాళీ పోస్టుల వివరాలను పంపించాము : హౌసింగ్ పీడీ శైలాజ : అనంతపురం జిల్లా హౌసింగ్ కార్పొరేషన్‌లో పీడీ, ఆరు డీఈ, ఒక ఏఈ పోస్టు ఖాళీగా వుంది. ఖాళీల వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా నెలక్రితమే కార్పొరేషన్ ఉన్నతాధికారులకు పంపించాము. గత వారంలో కూడా తామే స్వయంగా ఖాళీల వివరాలను ఉన్నతా ధికారులకు పంపించడం జరిగింది. త్వరలోనే ఖాళీ పోస్టులు అన్నీ భర్తీ అవుతాయి.

పీడీ శైలజ

ఉజ్వల భవిష్యత్తుకి డ్రగ్స్ ఆటంకం

- జేఎన్‌టియుఏ ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి

డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డిసన్మానిస్తున్న ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు డ్రగ్స్ ఆటంకంగా మారుతుందని, వాటి దృష్టికి వెళల్వద్దని జెఎన్‌టియుఏ ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి సూచించారు. అనంతపురం జేఎన్‌టియుఏ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అడిక్షన్‌పై విద్యార్థులకు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తుమందుకు అలవాటు పడవద్దని సూచించారు. ప్రధానంగా 16 నుంచి 26 సంవత్సరాల మ ధ్య ఉన్న యువతి యువకులు డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల వాటిని తీసుకునే వారిపైనే కాకుండా వారి కుటుంబంపైన సమాజంపైన మానవతా విలువలైన ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్‌తోపాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ ఏ విధంగా ప్రభావం చూపుతుందన్నదానిపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగం అధిపతి డాక్టర్ కళ్యాణిరాధ, డాక్టర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా..

కార్యక్రమంలో మాట్లాడుతున్న బిసాటి భరత్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

సంభవ్ ఫౌండేషన్ అనంతపురం బ్రాంచ్ వివిధ ప్రైవేట్ రంగ సంస్థలు, మల్టీ నేషనల్ కంపెనీ సహకారంతో అనంతపురంలోని ప్రభుత్వ కళాశాలలోని సంభవ ఫౌండేషన్ కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహించింది. ఈ సందర్భంగా అతిథులు జాతీయ యువజన అవార్డు గ్రహీత, కేంద్ర ప్రభుత్వంపై-అంబాసిడర్ బిసాటి భరత్, సైకియాట్రిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్ గరుగు బాలాజీ, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన ఇసపాల్ డాక్టర్ శశాంక మౌళి, హెచ్ఆర్ బిసాటి జీవన్‌కుమార్, సంభవ్ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ నాగమణి, సంభవ్ ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కొర్ర రెడ్యానాయక్ పాల్గొన్నారు. ఈ జాబ్‌మేళాకు 120 మంది యువకులు హాజరైనట్లు వారు తెలిపారు. ఇందులో 85 మంది యువకులకు 02 లక్షల నుంచి 3.5 లక్షల ప్యాకేజీతో ఆఫర్ లెటర్ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ఎస్ఎస్‌బిఎన్ సంపూర్ణ పోషణ్ స్వస్థ జీవన్-2024 ముగింపు కార్యక్రమం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మంచి జీవితం, మంచి భవి ష్యత్తు కోసం ఆహారం హక్కు అనే అంశంతో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరిం చుకు ని, ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాల జీ, మైక్రోబయాలజీ, న్యూట్రిషన్ అ ండ్ డైటిటిక్స్ విభాగాలవారు సంపూర్ణ పోషణ్ స్వస్థ జీవన్-2024 కార్యక్ర మాన్ని సోమవారం నిర్వహించారు. ఆరోగ్యకరమైన ఆహ్యారం సువ్యవస్థిత మనస్సు, ఆరోగ్యకరమైన శరీరం, ఆరోగ్యకరమైన జీవితం మధ్య ఉన్న సంబంధాన్ని వివరించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ జి.సాయి రామలింగారెడ్డి తెలిపారు. కళాశాల ఆడిటోరియం లో జరిగిన ముగింపు కార్యక్రమంలో పోషణ సంహిత పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకం వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు కలిసి సేకరించిన దాదా పు 500 పోషకాహార వంటకాల సమాహారం. ఈ పుస్తకా న్ని ఆవిష్కరించిన ముఖ్య అతిథి ప్రొఫెసర్ వి.రామకృష్ణ, ఫుడ్ టెక్నాలజీ, విభాగాధిపతి, యోగివేమన యూనివర్సిటీ విద్యార్థులు ఆరోగ్యక రమైన భారతదేశ నిర్మాణంలో భూమిక వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజయ వంతం కావడానికి కృషి చేసిన ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగ అధ్యాప కులు సి.మంజువాణి, కుమారి ఎస్.గౌషియా బేగం, స్వాతిరాణి, కుమారి శ్రణిక, మౌనిక, కుమారి అస్పీయాలను ఈ సందర్భంగా అతిథులు అభినందించారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టాలు ఇవ్వాలని ధర్నా

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

కూడేరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

కూడేరు మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు సర్వే నెంబర్ 535లో సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని ధర్నా కార్య క్రమం జరిగింది. ఈ సందర్భ ంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కూడేరు మండ లంలో 535 సర్వే నెంబర్‌లో గత 40 సంవత్సరాలు నుంచి పేద దళితులు బిసిలు, భూమిలేని నిరుపేద లు, కొండలు చెట్ల ను అలగించి చదును చేసి సాగుకు నిరుపయోగంగా భూమిని సాగుకు యోగ్యంగా తీసుకువచ్చి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. సాగు చేసే సందర్భంలో ముగ్గురు అక్కడికక్కడే పొలం లోనే ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందన్నారు. ప్రాణాలు పోయినాయి తప్ప భూమి మాత్రం పేదలకు రాలేదన్నారు. పేదలకు భూములు ఇవ్వకు ండా ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థల పేరుతో భూమిని వారికి అప్పు చెప్పి పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింద న్నారు. పట్టాలు ఇవ్వాలని అనేకసార్లు రెవెన్యూ అధికారులకు ఆర్డిఒ, కలెక్టర్ ను కోరినప్పటికీ అప్పుడు ఇస్తాము, ఇప్పుడు ఇస్తామని మాయ మాటలు చెబుతూ ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఇప్పటికైనా సాగు దారులను గుర్తించి ఎవరైతే సాగులో ఉన్నారో వారికి విచారణ చేసి న్యాయం చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. పేదలకు భూమి మీద దక్కే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో పోరాటాలు నిర్వహి స్తామని తెలియజే శారు. సాగుదారుల్లో ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. డిప్యూటీ తహశీల్దారు వీరితో మాట్లాడుతూ.. విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కరీము, మల్లికా ర్జున, వీరప్ప, చిదంబరమ్మ, లక్ష్మిదేవి, అలివేలమ్మ, చిన్న రామక్క తదిత రులు పాల్గొన్నారు.

ఫ్రీ ఆర్ట్ క్యాంపుకు సెల్ట్ అయిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఆర్ట్స్ కళాశాల విద్యార్థి డి.సం తోష్‌నాయక్ ఫైనల్ బియస్సీ, ఎన్ఎస్ఎస్ యూని ట్-2 వాలెం టీర్ నవంబర్ 12 నుంచి 21 వరకు కెబిసి నార్త్ మహారాష్ట్ర యూని వర్సిటీ జలగాంలో జరగ నున్న ప్రీ ఆర్ట్ క్యాంపుకు సెలెక్ట్ అయి నందున కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎ.శశాంక్‌మౌళి అభినందించారు. ఈ నెల 2వ తేది ఎస్‌కె యూనివర్సిటీలో జరిగిన ప్రీ ఆర్టీ సెలక్షన్స్ లో పాల్గొన్నాడు. రన్నింగ్, మార్చ్ ఫాస్ట్, ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రదర్శన కనబ ర్చాడని ఎన్ఎస్ఎస్ పిఓఎం విష్ణుప్రియ తెలిపారు. సంతోష్‌నాయక్ ఆగస్టు 15వ తేది ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ గెస్ట్‌గా పాల్గొన్నాడు. బుడమేరు వరద బాధితుల సహా యార్థం వరం రాజుల విజయవాడలో రెడ్‌క్రాస్ తరుపున సేవలంది ంచాడు. గతంలో బ్లడ్ డొనేషన్ రెడ్‌క్రాస్ తరుపున సేవలందించాడు. రామకృష్ణమర్, స్పూర్తి సేవ సంస్థలతో కలిసి అనేక సేవ కార్యక్రమాలో్ల పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి కోఆర్డినేటర్ జితేంద్ర, ఎన్ఎస్ ఎస్ పిఓలు రామకృష్ణ, సోమశేఖర్, శ్రీనివాస్, బోటని అధ్యాపకులు అమృత లక్ష్మి, అక్బర్ బాషా, జువాలజీ విభాగపు అధ్యాపకులు జి.ఎల్ఎన్.ప్రసాద్, డా.అ రుణ, కెమిస్ట్రి అధ్యాపకులు కిరణ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఓబుళపతి

వి.రామ్మోహన్ చౌదరి | కె.ఓబుళపతి | కోడా సింహాద్రి | హెచ్.గిరిధర్ రెడ్డి

అనంతపురం, న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ఎపి వైఎస్ఆర్ టిఎఫ్-రిజిస్ట్రార్ నెంబర్ 506/2011 ఉ పాధ్యాయ సంఘం నాయకులు ఈ నెల 25న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర కార్యవర్గ సమావేశంని గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. ఈ సమావేశంలో గత కొంత కాలంగా స్తబ్దతగా ఉన్నాం అని అన్నారు. ఇకనుంచి ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషిచేయాలనికి నాయకత్వ బాధ్యతలు అవసరం అని సుదీర్ఘంగా చర్చించి, నూతన రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఏపివైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా వి.రాజమోహన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులుగా కె.ఓబుళపతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హెచ్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోడా సింహాద్రి, రాష్ట్ర కోశాధికారిగా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధిగా యం.గియాజ్ హుస్సేన్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆర్.సురేష్‌కుమార్, గంగిరెడ్డి, డాక్టర్ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలుగా మల్లయ్య, విశ్వనాథ్‌రెడ్డి, ఆదినారాయణ స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి వీరి పదవీ కాలం 2 సంవత్సరాలు ఉంటుందని తీర్మానించారు.

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్‌ల రక్తదానం

రక్తదాన శిభిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం, న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న అమరవీరుల పోలీస్ వారోత్సవాలలో సోమవారం స్థా నిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీస ర్స్ ఎం.బాబాఫకృద్దీన్ (యూని ట్-1) డా.జిఎన్. డా.జిఎన్. రామకృష్ణ (యూనిట్-2) ఆధ్వర్యంలో సుమారు 27 మంది ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ రక్తదాన శిభిరంలో పాల్గొని తమ రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రక్త దానం చేసిన ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్‌ను పోలీస్ అధికారులు అభినందించారు.

హామీలు ఇవ్వడం మాట తప్పడం చంద్రబాబుకు అలవాటే

- అనంతపురం మేయర్ మహమ్మద్‌వసీం

మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఎన్నికల్లో విద్యుత్ చార్జీలు పెంచమంటూ ఎన్నికల సభల్లో పదే పదే చెప్పిన చంద్రబాబునాయుడు ఎందుకు తాను ఇచ్చిన హామీని నిలబెటుకోవడంలేదని అనంతపురం నగర మేయర్ మహమ్మద్‌వసీంసలీం ప్రశ్నించారు.

సోమవారం అనంతపురంలోని మేయర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు అవుతుండగానే కేవలం విద్యుత్ చార్జీల భారం ద్వారా 6072.86 కోట్లు ప్రజలపై భారం వేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వుంచి వాటిని అమలు చేసేవారన్నారు. అధికారంలో వుండి విద్యుత్ చార్జీలను పెంచేది కాకుండా ఆ ఆపవాదును ప్రతిపక్షంలో వున్న వైసిపి మీద నిందలు మోపడం తగదన్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదని తక్షణమే పెంచాలని నిర్ణయించిన విద్యుత్ చార్జీలను ఉపసహరించుకోవాలని లేదా ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతులకు సాయం అందించాలని తహశీల్దార్‌కు సిపిఐ వినతి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ పార్టీ నాయకులు

ఆత్మకూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా పేర్కొన్న రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందించాలని సిపిఐ నాయకులు సోమవారం తహశీల్దార్ లక్ష్మినాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఐదు మాసాలు పూర్తి అవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీల్లో పెట్టుబడి సాయం కానీ,పంటల భీమా పూర్తి స్థాయిలో పంట నష్ట పరిహారం కానీ ఇంత వరకు అందలేదని ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నాడని తక్షణమే రైతులకు అందాల్సిన పరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. గత ఐదు ఏళ్లు కిందట జీడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటిని అందిస్తామన్న మాట ఇంత వరకు నెరవేరలేదని గత ప్రభుత్వం కూడా సాగునీరు గురించి పట్టించుకోలేదని, ప్రారంభించిన పనిని తెలుగుదేశం పార్టీ హయాంలోనైనా నిర్మాణం అవుతుందా లేదా అనే సంశయం నెలకొందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా జగన్ ప్రభుత్వం పేరూరు డ్యాంకు నీళ్లు అందించే కాలువ నిర్మాణ పక్రియను పట్టించుకోలేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే కాలువ నిరా ్మణ పనులు పూర్తి చేసి పేరూరు డ్యాంకు అందజేస్తామని మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆరు నెలలు పూర్తి అవుతున్న ఇంత వరకు హామీను నెరవేర్చలేదని పేర్కొన్నారు. త్వరగా కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయించి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయాని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సహా య కార్యదర్శి శివ,రైతు సంఘం నాయకుడు రామాంజి నేయులు,నల్లప్పవెంకటేసు, తదితరులు పాల్గొన్నారు.

ఏపి మోడల్ స్కూల్‌లో చదివే విద్యార్థులందరికీ హాస్టల్ సౌకర్యం కల్పించాలి

వినతిపత్రం అంజదేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఏపి మోడల్ స్కూల్‌లో చదివే విద్యార్థులందరికీ హాస్టల్ సదు పాయం కల్పించాలని అదే విధం గా కాంపౌండ్ వాల్ నిర్మించాలని పిడిఎస్‌యూ జిల్లా సహాయ కా ర్యదర్శి జి.వీరేంద్రప్రసాద్ సో మవారం కలెక్టర్ ఆఫీస్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. అనంత పురం జిల్లా వ్యాప్తంగా దరిదాపుగా 10కిపైగా మోడల్ స్కూల్స్ ఉన్నా య న్నారు. ఇందులో ప్రతి ఏడాది వేల మంది విద్యార్థులు 6వ తరగతికి అడ్మిషన్ పొందుతూ చదువుతూ ఉన్నారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టి ఏపి మోడల్ స్కూల్‌లో చేరేటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో హాస్టల్ సదుపాయం కల్పించమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు డిమాండ్ చేస్తోందన్నారు.

భార్య అక్రమ సంబంధం భర్త ఆత్మహత్య

కూడేరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామానికి చెందిన మనుమల నరేష్(30) తన భార్య నాగలక్ష్మి ప్రవర్త నపై విసుగుచెంది శుక్రవారం రాత్రి పదిగంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో కట్టెతీరుకు ఉరి వేసుకొని ఆత్మ హత్యయత్నం చేసుకున్నాడు. ఇది గమనించిన తమ్ముడు ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఉరితో వ్రేలాడుతున్న తన అన్నను కాపాడాలని గొం తుకు బిగించుకున్న తాడును తెంపి హుటాహుటిన అనంతపురం జనరల్ ఆసుపత్రికు తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృ తి చెందాడు. మృతుడి తండ్రి గోవిందు ఫిర్యాదు మేరకు మృతికి కారణ మైన వారిపై కూడేరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన నరేష్ (ఫైల్ ఫోటో)

డిఆర్‌ఓ మలోలకు శుభాకాంక్షలు తెలిపిన తహశీల్దార్ మోహన్‌కుమార్

డిఆర్‌ఓ మలోలకు పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న తహశీల్దార్ మోహన్‌కుమార్.

అనంతపురం రూరల్,అక్టోబర్28ప్రభాతవార్త:

అనంత జిల్లా నూతన డిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన ఏ.మలోలను అనంత రూరల్ తహశీల్దార్ మోహన్‌కుమార్ ఆయన ఛాంబర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

04ATP28_04ATP28.qxd 28-10-2024 PM 10:49 Page 1

పేదలు తినే అన్నంపై దుష్ప్రచారం చేస్తారా

- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

అన్నా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

పేదలకు మూడు పూటలా కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్ భోజనం నాణ్యత లేదని దుష్ప్రచారం చేస్తారా అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం మధ్యాహ్నం నగరంఓలని ఓల్డ్‌టౌన్ గుత్తి రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే వెంట న ఇయోజకవర్గ పార్టీ అబ్జర్వర్ లక్ష్మినారా యణ, పార్టీ నాయకులు, అధికారులు వచ్చారు. అక్కడ భోజనం నాణ్యతను పరిశీలించారు. ఆయన స్వయంగా అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యతపై అక్కడ తింటున్న కూలీలందరిని అడిగి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ భోజనం బాగుందని చెప్పారన్నారు. అలాగే క్యాంటీన్‌లో శుభ్రతను కూడా ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గు పాటి మాట్లా డుతూ.. అన్న క్యాంటీన్లు ఏర్పాటు అయిన తర్వాత ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. ముఖ్యంగా భోజన నాణ్యతపై ప్రతి ఒక్కరి నుంచి సంతృప్తి కనిపిస్తోందన్నారు.

గత ఐదేళ్లుగా ఈ క ఆ్యంటీన్లు లేక ఎక్కువ ధర పెట్టి హోటళ్లలో భోజనం తినలేక అర్ధాకలితో ఉండేవారని, కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాంటీన్లను తిరిగి ప్రారంభిం చామన్నారు. కానీ దీనిపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది ఎంత మాత్రం సరికాదని దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పెద్దాయన భోజనం బాగు ందని చెబితే.. దానిని మ రోరకంగా ప్రచారం చేశ్శా రన్నా రు. ఇప్పుడు అదే పెద్దాయనతో నేను మాట్లా డితే.. భోజనం చాలా బాగుం దని, గతంలో కూడా ఇదే విష యాన్ని చెప్పి నన్నారు. నాణ్య తలో ఎక్కడా రాజీలేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకే మూడు పూటలా భోజనం పెడుతు న్నారన్న సం తృప్తి ప్రజల్లో స్పష్ట ంగా కనిపిస్తోందని దగ్గుపాటి అన్నారు. త్వరలోనే మరో రెండు అన్న క్యాంటీన్లను నగరంలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పోరేటర్ పావుల రాజ శేఖర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకం నాయుడు, కురుబ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇస్మా యిల్, పోతుల మంజునాథ్, సుంకన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దందాలు చేస్తే..ఊరుకోం..మంత్రి సవితమ్మ స్ట్రాంగ్ వార్నింగ్

- గోరంట్ల టిడిపి కార్యాలయంలో కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

- ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంత్రి సవితమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

గోరంట్ల, అక్టోబర్ 28 ప్రభాతవార్త

గోరంట్ల మండల వ్యాప్తంగా మంత్రి సవితమ్మ పేరుతో ఎవరైనా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గాని లేఅవుట్లకు అనుమ తులు ఇస్తామంటూ గాని ఇలా అనేక రకాలుగా మంత్రి పేరు చెప్పి ఎవరైనా దందాలు చేస్తే ఊరుకోమని సొంత పార్టీ నాయ కులకు మంత్రి సవితమ్మ ఘాటుగా హెచ్చరికలు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు ఏ విధంగా ప్రతి ఒక్కరూ తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకుని సైకిల్‌కు సత్తా చాటే విధంగా రికార్డు సృష్టించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతిష్టా త్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో భాగంగా సోమవారం గోరంట్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మండల మండల తెలుగుదేశం పార్టీ నాయకుల తో మంత్రి సవితమ్మ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడు తూ పార్టీ అంటే ప్రాణం పెట్టే నిజాయితీ, సత్తా గల కార్యకర్తలు ఒక్క తెలు గుదేశం పార్టీ సొంతమని కార్యకర్తల కుటుంబాల సంక్షేమాన్ని బాధ్యతగా భావించిన పార్టీ తెలుగుదేశమని, 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసు కుంటే 5 లక్షల ప్రమాద బీమాతో పాటు కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందిం చడం జరుగు తుందన్నారు. తెలుగు దేశం పార్టీ సభ్యత్వాల్లో రికార్డు సృష్టించేలా పనిచే ద్దామని మంత్రి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, పట్ట ణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, నిమ్మల శ్రీధర్, నరేష్, బాలకృష్ణ, బాచన్నపల్లి కమలాకర్, సు బ్బారెడ్డి, అగిసం నాగరాజు, బెల్లాలచెరువు చంద్ర, జనసేన సురేష్, బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సం తోష్, బొట్టు శ్రీనివాసులు, జయరాం, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి బాబా వేడుకలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దండీ - ఎమ్మెల్యే సింధూరరెడ్డి

-పుట్టపర్తి చిత్రావతి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే.

చిత్రావతి పరివాహక ప్రాంతంలో పుట్‌పాత్ ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

పుట్టపర్తి ప్రశాంతతకు మారుపేరని,ప్రశాంతినిలయంగా పేరుగాంచిన పుట్టపర్తి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ అధికారు లకు ఎమ్మెల్యే సింధూరరెడ్డి సూచించారు.శ్రీసత్యసాయి బాబా 99వ జన్మది న వేడుకలలు నవంబర్ మాసంలో ప్రారంభమవుతాయని అప్పటిలోగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు కల్పించి పుట్టపర్తి పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ యంత్రంగానికి ఎమ్మెల్యే ఆదేశించారు.చిత్రావతి నది ఒడ్డున ఉన్న అన్ని పరిసర ప్రాంతా లను మున్సిపల్ కమీషనర్ ప్రహ్లాద తో పాటు సోమవారం ఎమ్మెలేన్య సింధూరరెడ్డి పరిశీలించారు.నది ఒడ్డున గతంలో ఏర్పాటు చేసిన టైల్స్ పూరిగా పగిలిపోయి గుంతలుగా ఉండడంతో అక్కడ కొత్తవి ఏర్పాటుచే యాలని తెలి పారు.చుట్టుప్రక్కల చెత్తా చెదారం,పిచ్చి గడ్డి మొక్కలు ఉండ డాన్ని గమనించి ఈ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలనిఇ ముందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సాయంత్రం వేళలో చిత్రా వతి పరివాహక ప్రాంతం విద్యుత్ అలంకరణతో భక్తులకు మనోవికాసాన్ని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగించేలా చూడాలని పేర్కొన్నారు.

– పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు నియంత్రించండి ఎమ్మెల్యే : సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు వచ్చే నెలలో ప్రారం భం కానున్నాయని పుట్టపర్తి పట్టణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా పూర్తిగా అరికట్టాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పుట్టపర్తి పోలీ సులకు సూచించారు. సత్య సా యి బాబా మందిరంకు వెళ్లె దారిలో గణేష్ గేటు,ప్ర శాంతి నిలయం గేటు వద్ద ఆర్టీసి బస్టాండ్ ప్రాంతా ల్లో ఎప్పుడు ఆటోలు,ప్రైవేటు వాహనాలు అడ్డుపెట్టి మహిళా భక్తులకు అసౌకర్యం కలిగి ంచేలా వ్యవహరి స్తున్నట్లు తనకు ఫిర్యాదులు అందాయని పోలీస్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు.పట్టణంలో ప్రజ లకు భక్తులకు మంచి వాతా రణాన్ని కల్పించాలని పోలీస్ యంత్రాంగాన్ని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు సామకోటి ఆదినారాయణ,బేకరీ నాయుడు,చెర్లోపల్లి దేవారెడ్డి,స్థానిక కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలను నిలబెట్టడంలోనూ పోలీస్ పాత్ర ఎనలేనిది- ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి.

-పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరైన ఎమ్మెల్యే సింధూరరెడ్డి.

రక్తదాన శిబిరాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ

సత్యసాయి జిల్లా అక్టోబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి.

పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడడంలో కూడా పోలీసులు ప్రధాన పాత్ర పోషిస్తారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా సోమవారం పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి,జిల్లా ఎస్పీ వి.రత్న,పుట్టపర్తి డిఎస్పీ విజయ్‌కుమార్,పలువురు సిఐలు,ఎస్సైలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా పల్లె సింధూరరెడ్డి మాట్లాడతూ ప్రమాదం జరిగినపుటు మనిషికి అత్యవసర పరిస్థితుల్లో కావాల్సిన రక్తదానంతో ఆ మనిషి నిండు ప్రాణాలు కాపాడబచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలలని యువతకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.రక్తదానం చేయడం వలన మనిషి ఆరోగ్యం ఎంతో మెరుగు పడుతుందని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాత్రిపగలు పండుగలు అనకుండా పోలీసులు రక్షణ కల్పిస్తారని అలాంటి పోలీసులే రక్తదానం చేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇస్తున్నారని తెలిపారు.పోలీసుల వృత్తి కత్తిమీద సాము లాంటిదని అన్నారు.విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ అప్పు డప్పుడు పోలీసులు కూడా సమాజానికి ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన సత్యసాయి జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. జిల్లాలో ఎక్కడ హంసా త్మక సంఘటనలు జరగ కుండా చర్యలు తీసుకున్న జిల్లా ఎస్పి వి.రత్నకి మరియు పోలీస్ జిల్లా పోలీస్ అధికార యం త్రాంగానికి ఎమ్మెల్యే అబి . నందనలు తెలుపుతూ సిబ్బందిని ప్రశంసించా రు.పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరానికి నియోజకవర్గం నుంచి విచ్చేసి రక్తదానం చేసిన యువతీ యువకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసా ప్రతాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పీ విజయ్ కుమార్,ఎస్బిఐ సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి,ప్రదీప్ కుమార్,కొత్తచెరువు, పుట్టపర్తి, నల్ల మాడ,సిఐలు ఇందిరా,సునీత,నరేంద్ర రెడ్డి,సురేష్,ఎసైలు మల్లికార్జు నరెడ్డి, వెంకటనారాయణ,శ్రీరాములు,లింగన్న,దాదాపీర్ పోలీస్ సిబ్బంది వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

మిస్టరీగా అటెండర్ రామాంజినమ్మ అదృశ్య కేసు

- కిడ్నాప్ గురైందా..? హత్య చేశారా..?' - కేసు 3 టౌన్ నుంచి వన్‌టౌన్‌కి బదిలీ

అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో కలెక్టర్ ఆఫీసుకు సమీపంలో పశుసంవర్ధక శాఖ ఏడి కార్యాలయంలో అటెండర్‌గా పని చేసే రామాంజినమ్మ అదృశ్యం కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. ఆమె హత్యకు గురైందా..? లేక కిడ్నాప్ చేసి ఎక్కడైనా దాచి పెట్టారా అన్నది సస్పెన్స్‌గా మారింది. సంఘటన జరిగిన 15 రోజులైనా కేసు దర్యాప్తు ముందుకు వెళ్లకపోవడంతో ఆమె పని చేసే కార్యాలయం సిబ్బంది అధికారులు, కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది.

అనంతపురం పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్నారు. రామాంజినమ్మ భర్త పోలీస్‌శాఖలో భర్త చనిపోవడంతో ఆయన ఉద్యోగాన్ని రామాంజినమ్మకి ఇచ్చినట్లు సమాచారం. బళ్లారి రోడ్డు లోని ఎంఐఆర్ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న కాలనీలో రామాంజినమ్మ కుటుంబం నివాసం ఉంటోంది. రామాంజినమ్మ ఇంటిలో ఉన్నప్పుడే ఏదో సంఘటన జరిగినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి 15 రోజుల క్రితం అదృశ్యం అయ్యారు. ఇంట్లో చూస్తే రక్తపు మరకలు కనిపించి నట్లు తెలుస్తోంది. ఇంటికి అమర్చిన సిసిటివి కెమెరా దాని హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లారు. ఇంటిలో బీరువా తాళాలు పగలగొట్టబడి ఉన్నారు. తల్లి రామాంజిమ్మకు కూతురు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో కూతురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం త్రీ టౌన్ పోలీసులు చొరవ తీసుకుని రామాంజినమ్మ కుటుంబ సభ్యులతో తాళాలు పగలగొట్టించి ఇంట్లో చూశారు. బీరువా తాళాలు పగలగొట్టబడి, ఇంట్లో రక్తం మరకలు ఉన్న దృశ్యాలు.. రోకలి బండకు రక్తం అంటుకున్న దృశ్యాలు కనిపించినట్లు తెలి యవచ్చింది. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే సస్పెన్స్ వీడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ సంఘటనకు ఎవరైనా కిరాయి హంతకులు పాల్పడ్డారా..? సమీప బంధువుల పాత్ర ఏమై నా ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున ఆనరు. రామాంజినమ్మ బతికే ఉందా..? లేక కిడ్నాప్‌కు గురై చంపబడిందా అన్నది తెలియాల్సి ఉంది. రామాంజినమ్మ నివాస ఉన్న ఇల్లు అనంతపురం త్రీ టౌన్ పోలీస్‌స్టే షన్ పరి ధిలోకి వస్తుంది. అందులో భాగంగా కుటుంబ సభ్యులు త్రీ టౌన్ పోలీ స్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే రామాంజినమ్మ పని చేసే కార్యా లయం అనంతపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధికి వస్తుందని ఆ కేసును వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయాలని ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

ర్యాగింగ్ నిరోధక చర్యలు పటిష్టంగా చేపట్టాం

- జిల్లా ఎస్‌పి జగదీష్

మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

జూనియర్ల మనోబావాలను దెబ్బతీసే వికృత చేష్టలకు పాల్పడి మీ అమూల్యమైన భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం కోసంనమెడికల్ కళాశాల వారు ర్యాగింగ్‌ను నిరోధించడంలో నిబద్ధతను పాటించాలని సోమవారం జిల్లా ఎస్‌పి జగదీష్ అన్నారు. ఎక్కడైనా ర్యాగింగ్ జరుగుతుంటే నేషనల్ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ (1800-180-5522) పోలీసు హెల్ప్‌లైన్ 112కు సమాచారం ఇవ్వాలన్నారు. ర్యాగింగ్ భూతం విద్యార్థుల భవిష్యత్తునే కాకుండా తల్లిదండ్రుల ఆశయాలను కూడా నాశనం చేస్తుందని అంతేకాకుండా క్రిమినల్ చర్యలవైపు వెళ్లే విధంగా చేసి భవిష్యత్తును అంధకారంలోకి తీసుకెళుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసుశాఖ ర్యాగింగ్ నిర్మూలన కొరకు పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేసి కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో కౌన్సిలింగ్ ఇస్తున్నామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు, మెడికల్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ శంషాద్‌బేగం, డాక్టర్ షారోన్‌సోనియా, డాక్టర్ తెలుగు మధుసూదన్, ఫోరెన్సిక్ హెచ్‌ఒడి ఆచార్య డాక్టర్ శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుమన గోపిచంద్, డాక్టర్ గాలేటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

-పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఆర్థికశాఖపై ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్థిక శాఖపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి నీరబ్ కుమార్ ఇతర ముఖ్య అధికారులు కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగ తులు, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీల అమలు, తద్వారా రాష్ట్ర ఖజానాపై పడే భారం తదితర అంశాలను ఈ సమావేశంలో కూలంకుశంగా చర్చించినట్లు తెలిసింది.

శ్రీ సత్యసాయి జిల్లా వాల్మీకి మహర్షి రిజర్వేషన్ ప్రజా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డేగల సురేష్ ఎన్నిక

డేగల సురేష్

అనంతపురం అర్బన్,

అక్టోబర్ 28 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా వాల్మీకి మహర్షికి రిజర్వేషన్ ప్రజా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం నాగు లగుబ్బల గ్రా మానికి చెందిన వాల్మీకి డేగల సురే ష్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బో యపులి కొండన్న ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎస్టీ రిజర్వే షన్ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నందుకు అతని సేవలు గుర్తించి పదవి కేటాయి చినట్లు తెలిపారు. నామీద నమ్మకం ఉంచి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షుడు బోయ పులి కొండన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాలూ స్వామి, టి.జి.నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజిఆర్ కొండయ్య, రాష్ట్ర గౌర వ అధ్యక్షులు సురేష్‌బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్‌గోపాల్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు మానేరు నరసింహా, రేనాటి శ్రీనివా సులు, రాష్ట్ర కార్యద ర్శిలకు కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకుల ఎస్టీ రిజర్వే షన్ పునరుద్ధరణ కోసం గ్రామ గ్రామాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని డేగల సురేష్ తెలిపారు.

పామిడి సమస్యలకు పరిష్కారం చూపండి

- జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్‌ను కోరిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు

జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

పామిడి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

పామిడిలో నెలకొన్న సమస్య లపై స్పందించి వాటికి పరిష్కా రం చూపాలని గుంతకల్లు ఎమ్మె ల్యే గుమ్మనూరు జయరాం జి ల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమా ర్‌ను కోరారు. గుంతకల్లు టిటిడి కళ్యాణమండపంలో సోమవారం నిర్వహిం చిన డివిజనల్ లెవెల్ గ్రీవెన్స్‌డేలో జిల్లా కలెక్టర్ డాక్ట ర్ వినోద్‌కుమార్‌ను కలిసి విన్న వించారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం వినతిపత్రాన్ని అంద జేశా రు.

ఈ మేరకు ఆయన నియోజకవర్గ సమస్యలను ప్రస్తావిస్తూ ప్రత్యే కిం చి పామిడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పామిడి పట్టణం బిసిసి రోడ్డు 100 అడుగుల వెడల్పుతో ఉండేదని ప్రస్తుత క్రమంలో కొంత మంది రోడ్డును ఆక్రమించుకొని షాపులను నిర్మించారని అందువల్ల ఆక్రమణ లను తొలగించాలన్నారు. ఇటీ వల కాలంలో కురిసిన వర్షాలకు మండలం లోని అనుంపల్లి చెరువు పొంగి ప్రవహించటం వల్ల పట్టణంలో నీరు ప్రవహించి ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొన్నారని వెంటనే చెరువులు వాగుల్లో పూడిక తీసివేత జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టాలని తెలిపారు. ఇదే క్రమంలో మండల పరిధిలోని రామగిరి చెరువు నీలూరు వాగులు ఆక్రమణలకు గురవుతున్నాయని వాటిని పరిరక్షిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వివరించారు.